## సమష్టి వ్యవసాయం

# గొప్ప విషయం

• కలెక్టర్ గంధం చంద్రుడు



మహిళలు సాగు చేస్తున్న పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ గంధం చంద్రుడు

**అనంతపురం రూరల్:** మహిళలు సమష్టిగా ఏర్పడి పంటలు సాగు చేయడం గొప్ప విషయమని , నూతన పద్ధతులు అవలంభించి పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు పేర్కొన్నారు. గురువారం కురుగుంట మనభూమి ఉమ్మడి వ్యవసాయ క్షేత్రంలో మహిళా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మహిళలు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సంఘటితంగా వ్యవసాయం చేయడం వల్ల మంచి ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. వ్యవసాయ క్షేత్రంలో చిరుధాన్యాలు, ఆకుకూరలతో పాటు  మరిన్ని పంటలను సాగు చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.

సాక్షి Fri, 16 October 2020
https://epaper.sakshi.com/c/55696494

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించండి



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారి ముస్తాఫా అహమ్మద్

**ఆత్మకూరు:** ఈ ఏడాది ఖరీఫ్‌కు సంబంధించి వేరుశనగ పంట విత్తు సమయం ముగియడంతో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని రైతులకు స్థానిక మండల వ్యవసాయాధికారి ముస్తాఫా అహమ్మద్ సూచించారు. రెండు రోజుల్లో వర్షాలు కురిస్తే వేరుశనగ విత్తుకోవచ్చునని లేకుంటే ప్రత్యామ్నాయ పంటలే మేలు అని పేర్కొన్నారు. మండలంలోని తలుపూరు గ్రామంలో గురువారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వేరుశనగ పంట సాగులో మెలకువలను రైతులకు వివరించారు. దిగుబడి కోసమంటూ ఖరీదైన రసాయనిక మందులు వాడి ఆర్థికంగా నష్టపోకూడదని, సూక్ష్మ పోషక ఎరువుల వినియోగం వల్ల పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. 50 శాతం సబ్సిడీతో అందజేస్తున్న క్రిమిసంహారక మందులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని వేపకషాయం, పశువుల ఎరువు తదితరాల వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు భూసార పత్రాలను అందచేశారు . కార్యక్రమంలో ఎంపీఈవో భారతి, రైతులు పాల్గొన్నారు.

www.focusananthanews.com

బుధవారం 15-12-2021

# రైతుల అభివృద్ధి మా ధ్యేయం

- రెడ్స్ అధ్యక్షురాలు భానుజ





[illegible]

# మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగేయాలి...

## రెడ్స్ వ్యవస్థాపకురాలు భానుజ



[illegible]

# ఒంటరి మహిళలకు ఆసరా



మహిళలతో సురేష్

పేరు: సురేష్
ఉంటున్నది : అమెరికా
స్వగ్రామం : [illegible]

[illegible]

పాఠశాలకు

పేరు : గోళ్ల హనుమంత రెడ్డి
ఉంటున్నది : అమెరికాలోని [illegible]
స్వగ్రామం : [illegible]

## బాలికల రక్షణ సామాజిక బాధ్యత

### జాతీయ బాలికా దినోత్సవంలో జేసీ సిరి



మాట్లాడుతున్న జేసీ సిరి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: బాలికల కోసం ప్రభుత్వాలు పలు చట్టాలు తెచ్చినా వారిపై ఇంకా అఘాయిత్యాలు, అన్యాయాలు జరుగుతూనే ఉన్నాయని సచివాలయాలు, అభివృద్ధి సంయుక్త కలెక్టర్ సిరి ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని రూపుమాపేందుకు బాలికల పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని జేసీ సూచించారు. బేటీ బచావో- బేటీ పఢావో వారోత్సవాల్లో భాగంగా ఆదివారం కలెక్టరేట్‌లోని ప్రజావసర్ హాల్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఒక రోజు కలెక్టర్ శ్రావణి అధ్యక్షతన జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. జేసీ సిరి మాట్లాడుతూ ఆడపిల్లలు పుడితే తల్లులంతా అదృష్టంగా భావించాలన్నారు. బాలికా సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. సీడబ్ల్యూసీ ఛైర్‌పర్సన్ నల్లాని రాజేశ్వరి మాట్లాడుతూ బాలికల చదువు, వారి భవిష్యత్తు, వారి హక్కులు కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలను పనులకు కాకుండా పాఠశాలలకు పంపాలన్నారు. ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. చైల్డ్ గ్రూప్ రూపొందించిన సాధికార బాలికలు-సాధికార సమాజం అనే గోడపత్రాలను జేసీ ఆవిష్కరించారు. తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం జిల్లా విద్యార్థులు, మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా పీడీ విజయలక్ష్మి, రెడ్స్ సంస్థ భానుజా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కామేశ్వరప్రసాద్, డీడీ రమణారెడ్డి, ఆర్ఐఓ రమణనాయక్, ఉప కమిషనర్ రమణారెడ్డి, సీడీపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి తల్లిదండ్రులు ఆడ పిల్లలను చదివించాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కదిరి రూరల్, జనవరి 24 మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల జూనియర్‌కళాశాల నందు ఆదివారం రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. కో ఆర్డినేటర్ ఎల్లప్ప మాట్లాడుతూ బాలికల పరిరక్షణ మన అందరి బాధ్యత, బాలికల కోసం ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా బాలికలపై దాడులు జరుగుతున్నాయని, ప్రతి తల్లిదండ్రులు ఆడ పిల్లలను చదివించాలన్నారు. చైల్డ్ రైట్స్ ఫౌండేషన్, రెడ్ రోజ్ వారి సహకారం నిర్వహిస్తున్నామని, ఆడ పిల్లలపై హింస ఆపాలని, బాల్య వివాహాలు జరగకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగానే పోస్టర్లను వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మహేష్ , సిబ్బంది శారద, ఇతరులు పాల్గొన్నారు.

## వేరుశనగ పంటను పరిశీలించిన ఏవో సా దబ్

**పబ్లిక్ వాయిస్ ఫిబ్రవరి 11 కదిరి** కదిరి మండల పరిధిలోని కుమ్మర వాండ్ల పల్లి గ్రామంలో రెడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లో రైతుల కు అందజేసిన వేరుశెనగ పౌండేషన్ సీడ్ పంటను గురువారం ఏపీ ఎస్ ఎస్ డి సి డి ఎ రెడ్స్ సిబ్బంది జనార్ధన్ కోఆర్డినేటర్ ఎల్లప్ప రైతులు పాల్గొన్న వారిలో ఉన్నారు



## చిరుధాన్యాల పంటలపై అవగాహన

**కదిరి పట్టణం, న్యూస్‌టుడే:** తక్కువ పెట్టుబడి వ్యయంతో సాగు చేసే చిరుధాన్యాల పంటలే మేలని రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలిపారు. సోమవారం కదిరి మండలం అయ్యన్నగారికొత్తపల్లిలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పంటలు చేతికందక రైతులు నష్టాల పాలవుతున్న తరుణంలో చిరుధాన్యాల సాగు మేలన్నారు. ఈ పంటల సాగుతో భూమి సారవంతంగా అవుతాయని పేర్కొన్నారు. పశువులకు అవసరమైన గ్రాసం లభిస్తుందన్నారు. అనంతరం కె.బ్రాహ్మణపల్లి పంచాయతీలో సాగుచేసిన కొర్ర, సజ్జ పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రతినిధులు యల్లప్ప, నరేంద్ర, సతీష్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

2018-10-23 11

# From the Media

## కరోనాకు వెరవకుండా సేవలను కొనసాగిస్తోంది "రెడ్స్ సంస్థ"



అనంతపురం (భూమిపుత్ర) మే 4: కరోనా వైరస్ స్వైర విహారం చేస్తూ విజృంభిస్తున్న తరుణంలో లాక్ డౌన్ విధించి సుమారు నెలన్నర రోజుల పైనే అవుతోంది. ఈ నెలనాళ్ళు రోడ్డు పక్కన భిక్షమెత్తి పొట్టపోసుకుని కాలం గడిపే ముదుసలులు, ఏ దిక్కూ లేని అభాగ్యులు, కుటుంబ సభ్యులు పట్టించుకోని వారు ఆకలి తాళలేక అన్నమో రామచంద్రా అని దిక్కులు పిక్కటిల్లేలా అరచినా ఎవరికీ వినపడని పరిస్థితి. ఈ నేపథ్యంలోఎంతో మంది దాతలు, ఎన్నో సంస్థలు మేమున్నామంటూ ముందుకు వస్తున్నాయి. గడప దాటలేని పేదలకు నిత్యావసరాలు అందించడంతో పాటు చిత్రాన్నం, పులి హెూత ప్యాకెట్లను సిద్ధం చేసుకుని వచ్చి మరీ పంపిణీ చేసి ఆకలి తీరుస్తున్నారు. ఎదుటివాడు సమస్యలలో ఉన్నపుడు సహాయం చేయడానికి ముందుకు వచ్చి వారి అవసరాలు తీర్చినపుడే స్వచ్ఛంద సంస్థలకు అర్థం. పరమార్థం.ఆ దిశగా వడి వడిగా అడుగులు వేసుకుంటూ కరోనాకు వెరవకుండా సేవలను కొనసాగిస్తోంది "రెడ్స్ సంస్థ". అనంతపురం నగర శివార్లలోని జన చైతన్య కాలనీ నందుగల ఒంటరి మహిళలకు ,దివ్యాంగులకు రెడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు చెరువు భానుజా ఆధ్వర్యంలో శానిటైజర్లు,నిత్యావసరాలు కూరగాయలు అందచేశారు.

**GENDER IMPACTS OF COVID-19: PREVENTION AND MITIGATION**



Women farmers of Anantapur have to walk to the fields and back. In the absence of transport services, they are also unable to sell their produce. Malnutrition is acute among women without ration cards or a 'Jan Dhan' account.

REDS is closely working with the State Government of Andhra Pradesh, to extend the Public Distribution System (PDS) and Mid-Day meal scheme to those without ration cards.

MS. BHANUJA CHERUVU
SECRETARY, REDS
ANDHRA PRADESH

PRIA

Martha Farrell Foundation

# In the Media



## మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగేయాలి...

### రెడ్స్ వ్యవస్థాపకురాలు భానుజ

మాట్లాడుతున్న రెడ్స్ వ్యవస్థాపకురాలు భానుజ

ప్రజాశక్తి- అనంతపురం సిటీ

మహిళలు శ్రమను నమ్ముకుని ఆత్మస్థైర్యంతో అడుగు వేయాలని రెడ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు భానుజా అన్నారు. స్థానిక కళ్యాణదుర్గం రోడ్డులోని రెడ్స్ కార్యాలయంలో అంతర్జాతీయ ఒంటరి మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సును ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఒంటరి మహిళలు అధైర్య పడకుండా సొంత కాళ్లపై నిలబడాలన్నారు. తమ సంస్థ ద్వారా కొందరు మహిళలను సమూహాలుగా ఏర్పాటు చేసి ఆర్థిక స్వేచ్ఛ సాధించే దిశగా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. భర్త చనిపోయిన, వదిలివెళ్లిన మహిళలు మనోధైర్యం కోల్పోకుండా సమాజంలో శ్రమను నమ్ముకుని గర్వంగా జీవించాలని తెలిపారు. తెలిసిన రంగంలో ముందుకు వెలితే తప్పకుండా సమాజంలో తగిన గౌరవం ఉండడంతో పాటు పది మందికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యిన ఏపి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్పెషల్ సెక్రటరి డాక్టర్ ఆర్జ శ్రీకాంత్ మాట్లాడుతూ ఒంటరి మహిళలు వ్యవసాయ రంగంలో రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ తరఫున అవసరమైన మేరకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. రెడ్స్ సంస్థ ఒంటరి మహిళలకు, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల మహిళలకు, భర్త తోడులేని మహిళలకు చేయూత ఇవ్వడాన్ని ఆయన అభినందించారు. ఈసందర్భంలో రెడ్స్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా కిశోర్ అధికార్ (మకాం) మాస్ కన్వీనర్ కవితా ప్రోత్సాహంతో ప్రభుత్వం పింఛను అందని అర్హత గల 35 మంది మహిళలకు ప్రతి నెల రూ.1000 రూపాయలు పింఛను ఇస్తున్నట్లు భానుజా తెలిపారు. ఇదే క్రమంలో ఈడిగ సురేష్ ఎంతో సహకారం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌డిసి ఎస్ఎం ప్రదీప్, డిస్టిక్ మేనేజరు శ్రీకాంత్ రెడ్డి, రెడ్స్ సంస్థ ప్రతినిధులు నరశింహనాయక్, స్వామి, శర్మ, మహిళలు పాల్గొన్నారు.

life-oriented and



## హక్కులు సాధించుకున్ననాడే అసలైన మహిళా దినోత్సవం

వ్యవసాయ రంగంలో

స్త్రీల కృషే కీలకం: వక్తలు

మాట్లాడుతున్న వ్యవసాయశాఖ జేడీ హబీబ్‌బాషా

**అనంతపురం టౌన్, మార్చి 12:** మహిళలు తమ హక్కులను సాధించుకున్నానాడే అసలైన మహిళాదినోత్సవమని వ్యవసాయశాఖ జేడీ హబీబ్‌బాషా, డీఎస్పీ మున్వర్ హుస్సేన్ పేర్కొన్నారు. రెడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు భానూజ అధ్యక్షతన మంగళవారం స్థానిక ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవానికి వారు అతిథులుగా హాజరయ్యారు. జేడీఏ మాట్లాడుతూ సమస్యలేర్పడ్డాయని మహిళలు ఏడుస్తూ కూర్చోవటం పరిష్కారమార్గం కాదన్నారు. ఎదురుతిరిగి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ శ్రామికులు మొదలుకొని అంతరిక్ష పరిశోధకుల వరకూ మహిళలు సత్తా చాటుకుంటున్నారన్నారు. దేశంలో 85శాతం మంది మహిళలు వ్యవసాయ రంగంపై ఆధారపడ్డారనీ, అయినా వారికి రైతులుగా గుర్తింపు లేకపోవటం బాధాకరమన్నారు. ఈ రంగంలో అధికభాగం పనులు మహిళలే చేస్తున్నారనీ, కాబట్టి సమాజం వారి కృషికి తగిన ప్రాధాన్యమివ్వాల్సి ఉందన్నారు. దాల్, రైస్ మిల్లులు వంటివి ఏర్పాటు చేసుకుని, మహిళలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో తమ శాఖ రూ.లక్ష వరకు సబ్సిడీ ఇస్తోందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీఎస్పీ మున్వర్ హుస్సేన్ మాట్లాడుతూ పోలీసు శాఖ ద్వారా ఒంటరి మహిళలకు శిక్షణ ఇచ్చి, ప్రోత్సహిస్తున్నామన్నారు. రెడ్స్ ఆధ్వర్యంలో వివిధ రంగాల మహిళలను శాలువాలు, ప్రశంసాపత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఏఓ ముస్తఫా అహ్మద్ ఖాన్, డాక్టర్ ప్రసూన, ఆదరణ చిట్స్ శైలజ, పట్టుపరిశ్రమశాఖ డీడీ ఆయుబ్ బాషా, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, రచయిత కంబదూరి షేక్ నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.



## ఒంటరి మహిళలకు ఆసరా

మహిళలతో సురేష్

పేరు: సురేష్
ఉంటున్నది : అమెరికా
స్వగ్రామం : కడప జిల్లా

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే

**సేవలు:** రైతులు, దిక్కులేని మహిళలకు ఆసరాగా నిలవడానికి ముందుకొచ్చారు. కొన్ని స్వచ్ఛంద సంస్థల తోడ్పాటుతో 'ఐ ఫోర్ ఫార్మర్' పేరుతో దేశంలో వెనుకబడిన ప్రాంతాలను ఎన్నుకుని సేవాకార్యక్రమాలు చేపట్టారు. పెట్టుబడి పెట్టలేని రైతులకు ఆర్థిక చేయూత అందిస్తున్నారు. మన జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో తమ సేవలను విస్తరించారు. ఆత్మకూరు మండలం తలుపూరులో పుడమితల్లి అనే ఒంటరి మహిళల సంఘాన్ని దత్తత తీసుకున్నారు. ఈ సంఘంలో వారంతా ఆత్మహత్య చేసుకున్న రైతుల భార్యలు, కుటుంబానికి దిక్కులేని మహిళలే. మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా వారే సొంతంగా వ్యవసాయ పనులు చేసుకునేలా సురేష్ ఆర్థిక సాయం అందించారు. ఎనిమిది ఎకరాలకు పొలాన్ని కౌలుకు తీసుకుని అవసరమైన విత్తనాలు, సేంద్రియ ఎరువులకు సుమారు రూ.1.20లక్షలు అందజేశారు. మహిళలు పొలంలో పని చేసి, వచ్చిన ఆదాయాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకునేలా సాంకేతిక పరిజ్ఞానం అందించారు. ప్రకృతి వ్యవసాయం, పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు మహిళలకు ఆవులు కూడా కొనుగోలు చేసి ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. సాగులో ఆధునాతన పద్ధతులపై రైతులు, మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు.

పాఠశాలకు

పేరు : గోళ్ల హనుమంత రెడ్డి
ఉంటున్నది : అమెరికాలోని టెక్సాస్
స్వగ్రామం : పెనుకొండ మండలం అమ్మవారిపల్లి



# In the Media



ఆంధ్రప్రభ

lifepage2012@gmail.com

**L**ively
**I**nteraction
**F**or
**E**ver

లైఫ్

మంగళవారం 7 మే 2019

## అమ్మాయిలపై మాయావల

### మానవ అక్రమ రవాణాపై పోరాడుతున్న భానూజ

ఈనాడు
epaper.eenadu.net

# విత్తనాల వ్యవస్థను బలోపేతం చేయాలి

**అనంత గ్రామీణం (తపోవనం), న్యూస్‌టుడే:** మన విత్తనం మనమే పండించుకోవాలి. ప్రతి గ్రామంలో విత్తన వ్యవస్థను బలోపేతం చేసి బహుళజాతి సంస్థల విత్తనాలపై ఆధారపడకుండా పండించాలని యాక్షన్ ఫ్రెటర్నా ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురం గ్రామీణ మండలం కురుగుంట గ్రామంలో రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విత్తనాల పండగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రైతుల పంటల సాగు విధానంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ఏకపంట విధానానికి స్వస్తిచెప్పి స్థానిక వాతావరణానికి తగ్గట్టుగా పంటల సాగును ఎంచుకోవాలన్నారు. రెడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు భానుజ, వ్యవసాయ మిషన్ సభ్యుడు రాజారాం, స్వచ్ఛంద సంస్థల సభ్యులు లక్ష్మానాయక్, నరసింహానాయక్, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డైరెక్టర్ మల్లారెడ్డి

Date : 06/07/2019 EditionName : ANDHRA PRADESH( ANANTAPUR, ANANTAPUR )
PageNo : Page 01

# గ్రామస్థాయి విత్తన వ్యవస్థే కీలకం



రైతులను సన్మానిస్తున్న రాజారాం

**అనంతపురం రూరల్:** నాటీ విత్తనాలతోనే భూమాత ఆరోగ్యంగా ఉంటుందని, అది గ్రామస్థాయి విత్తన వ్యవస్థతోనే సాధ్యమవుతుందని యాక్షన్ ఫెటర్నా ఎకాలజీ డైరెక్టర్, అగ్రికల్చర్ మిషన్ కమిటీ సభ్యుడు మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలం కురుగుంట మనభూమి వ్యసాయ క్షేత్రంలో రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో నాటీ విత్తనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అగ్రికల్చర్ మిషన్ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, రాజారాంలతో పాటు రెడ్స్ సంస్థ నిర్వాహకురాలు భానూజ హాజరై ప్రసంగించారు. రైతులు ఏక పంట విధానాన్ని మానుకోవాలని, వాతావరణ పరిస్థితులను బట్టి పంటలను సాగు చేయాలన్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతిలో నాటిన విత్తనాలతో కూడిన పంటలను వేయడం వలన భూ మాత, గోమాత, వనమాత ఆరోగ్యంగా ఉంటాయన్నారు. మన విత్తన కేంద్రాల ద్వారా రైతులకు కావాల్సిన నాటీ విత్తనాలను అందించి విత్తన వ్యవస్థను స్థానికంగా బలోపేతం చేయాడనాకి జీవ వైవిధ్య కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం నాటీ విత్తనాలను సరఫరా చేస్తున్న రైతులను సన్మానించారు. కార్యక్రమంలో డీపీఎం లక్ష్మానాయక్, ఉద్యానశాఖ డీడీఏ సతీష్, హౌసింగ్ కార్పొరేషన్ డీఈ మధుసూదన్, రెడ్స్ సంస్థ కోఆర్డినేటర్ యల్లప్ప, జీవ వైవిధ్యం బ్లాక్ ఎస్ఆర్పీ నరసింహనాయక్, రైతులు చెరుకూరి పోతులయ్య, వెంకటరెడ్డి, లక్ష్మీదేవి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి అనంతపురం Sat, 06 July 2019
https://epaper.sakshi.com/c/41258684

# దేశీయ వంగడాల ఉత్పత్తికి శ్రీకారం చుట్టండి

## ఆర్డీటీ ఎకాలజీ సెంటరు డైరెక్టర్ వైవి.మల్లారెడ్డి



మాట్లాడుతున్న ఆర్‌డిటి ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి

**ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్**

దేశీయ వంగడాల ఉత్పత్తికి రైతులు కృషి చేయాలని ఆర్డీటీ ఎకాలజీ ...

మాట్లాడారు. రైతులు విత్తనాల కోసం విదేశీ, బహుళ జాతి కంపెనీలను ఆశ్రయించకుండా నాటి విత్తనాలను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలన్నారు. రెడ్స్ సంస్థ వ్యవస్థాపకురాలు భానుజా మాట్లాడుతు గ్రామాల్లో అంతరించి పోతున్న దేశీ విత్తన వ్యవస్థకు పునర్జీవం తీసుకువచ్చేందుకు రెడ్స్ సంస్థ ముందుకువచ్చిందన్నారు. విత్తన వ్యవస్థను ...

అగ్రికల్చర్ మిషన్ సభ్యులు రాజారాం మాట్లాడుతూ రైతులు వేరుశనగను నమ్ముకుని తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఏక పంట విధానం సరైన పద్ధతి కాదని ప్రభుత్వం ప్రత్నామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం వుందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల రైతుల నుంచి రెడ్స్ సంస్థ సేకరించిన నాటి విత్తనాల ప్రదర్శన అందరినీ ...

# రాప్తాడు

రాప్తాడు - అనంతపురం రూరల్ - ఆత్మకూరు - చెన్నేకొత్తపల్లి - కనగానపల్లి - రామగిరి

# గ్రామస్థాయి విత్తన వ్యవస్థతోనే రైతుకు రక్ష

**అనంతపురం రూరల్, జూలై 5:** గ్రామస్థాయి విత్తన వ్యవస్థతోనే భూమి, రైతుకు రక్ష దక్కుతుందని ఆర్డీటీ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కురుగుంట గ్రామ పరిధిలోని మనభూమి వ్యవసాయ క్షేత్రంలో రిడ్స్ సంస్థ ఆధ్వర్యంలో నాటి విత్తనాల పండుగను నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్డీటీ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యుడు రాజారాం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాల కోసం బహుళజాతి కంపెనీలను ఆశ్రయించకుండా నాటీ విత్తనాలను తామే ఉత్పత్తి చేసుకోవాలన్నారు. ఏకపంట విధానాన్ని మానుకోవాలన్నారు. స్థానిక వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా విత్తనాలను పండించుకోవాలన్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతిలో నాటీ విత్తనాలతో కూడిన పంటలు వేయటం కారణంగా భూమాత, గోమాత ఆరోగ్యంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో రెడ్స్ సంస్థ సభ్యులు భానుజ, జెడ్‌బీఎన్‌ఎఫ్ డీపీఎం లక్ష్మానాయక్, రైతులు పోతులయ్య, వెంకటరెడ్డి, లక్ష్మీదేవి, రామిరెడ్డి, ఉద్యానశాఖ డీడీఏ సతీష్, హౌసింగ్ కార్పొరేషన్ డీఈ మధుసూదన్‌రెడ్డి, రిడ్స్ సంస్థ కో-ఆర్డినేటర్ ఎల్లప్ప, జీవన వైవిధ్యం బ్లాక్ ఎస్ఆర్‌పీ నరసింహానాయక్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

ఆంధ్రజ్యోతి Sat, 06 July 2019
https://epaper.andhrajyothy.com/c/41257945

అనంతపురం వార్త

3/6

## రూరల్ గ్రామాలల్లో కరోనా టీకాపై ప్రజలకు అవగాహన



కరోనా టీకాపై ప్రజలకు అవగహన కల్పిస్తున్న రెడ్ స్వచ్ఛంద సంస్థ

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:

కరోనా వైరస్ వ్యాపించ కుండా ప్రజలందరు జాగ్రత్తలు పాటించాలని రెడ్ స్వచ్ఛంద నంస్థ అధినేత్రి భానుజా వైద్యాధికారి మనోజ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అన ంత రూరల్ మండలంలోని కురుకుంట, అక్కంపల్లి, ఇం దిం మ్మ కాలనీ,కందు కూరు, రాచానపల్లి గ్రామాలల్లో రెడ్ స్వచ్ఛంద సంస్థ వారు వైద్య అధికారులు నాటక రూపంలో ప్రజలకు కరోనా టీకాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలల్లో కరోనా వైరస్ వ్యాపించకుండా ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలు పాటించడంతో పాటు సామాజిక దూరం పాటిస్తూ ముక్కు మాస్కు ధరించి చేతులు శుభ్రంగా ఉంచుకొని కరోనా మహమ్మారిని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కురుకుంట మాజీ ఎంపి టిసి కిరణ్‌కుమార్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

## రెడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో కరోణ వ్యాప్తి నివారణ

## వంద శాతం టీకా వేయించడమే మన లక్ష్యం



(నల్లమాడ అనంత బుల్లెటిన్ )

గ్రామ ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి వంద శాతం కరోనా టీకాలు వేయించుకోవాలని రెడ్ స్వచ్ఛంద సంస్థ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిధిలోని మసకవంకపల్లి గ్రామంలో రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరోనా వ్యాప్తి, వాటి నివారణ మరియు వ్యాక్సినేషన్‌పై గ్రామ వీధుల్లో పాఠశాల విద్యార్థులతో కలిసి బుధవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్స్ మండల మేనేజర్ ఓబులప్ప, ఎయనమ్ ధనలక్ష్మి, కోఆర్డినేటర్ లక్ష్మీపతి మాట్లాడుతూ ఇంతవరకు టీకాలు వేయించుకోని 10 మందిని గుర్తించి వ్యాక్సినేషన్‌పై ఉన్న అనుమానాలను నివృత్తి చేసి, వారిని టీకాలు వేసుకునేందుకు సంసిద్ధులను చెయ్యడం జరిగింది, ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతినిత్యము చేతులు సబ్బుతో కడుక్కోవాలి, మాస్కు ధరించాలి, సామాజిక దూరం పాటించాలి, కరోనా మహమ్మారిని తరిమి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నతాఠశాలపాధ్యాయులు, విద్యార్థినీ విధ్యార్థులు మరియు రెడ్స్ వీర్పీలు సుబ్బరాయుడు, షరాబు గంగరాజు, జగదీష్, రమణప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---

తెలుగు దిన పత్రిక APTEL/2013/53929
ధర్మపోరు
నిజం... మా నైజం
www.dharmaporu.com Dharmaporu telugu daily
PUBLISHED FROM : ANANTAPURAM - KURNOOL - CHITTOOR - YSR KADAPA ON BEHALF OF CHIEF EDITOR : CHANDRA MOHAN. B
గురువారం, ఫిబ్రవరి 10, 2022

## రెడ్స్ ఆధ్వర్యంలో కరోనాపై అవగాహన

(ధర్మపోరు న్యూస్ ఓ డి చెరువు)

ఓడిసి మండలం లోని ప్రాథమిక వైద్యశాల సమీపంలోని వారపుసంతలో ఎంపీపీ పర్వీన్ బానూ, ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా ఆధ్వర్యంలో రెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బానూజ కరోనా నివారణ, వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పించినట్లు వైద్యాధికారి ఐనుద్దీన్ తెలిపారు. బుధవారం కళాకారులతో సున్నంపల్లి, కొండకమర్ల, ఓడిసి సుందరయ్య కాలనీ, గాజుకుంటపల్లిలో ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేయించుకుని కరోనాను తరిమి కొట్టాలని పాటలు నాటికల ద్వారా అవగహన కల్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ముందు జాగ్రత్తలు పాటించి కరోనా మహమ్మారి వ్యాపించకుండా అరికట్టాలన్నారు. ప్రతి ఒక్కరు వాక్సిన్ వేసుకోవాలని తెలియజేసారు. మాస్క్ ధరించి, చేతులను సబ్బుతో లేదా శానిటైజర్ తో కడుకోవాలని, సామజిక దూరం పాటించాలని కళాకారుల బృందం ద్వారా కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ కార్యక్రమం మండల మేనేజర్ యల్లప్ప, ప్రభుత్వ వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, రెడ్స్ సంస్థ కోఆర్డినేటర్ లు సూర్యం, విష్ణు విఆర్పీ తదితరులు హాజరై నారు.



# ముందు జాగ్రత్తలు పాటించండి

**కరోనా వైరస్ ను అరికట్టండి- రెడ్స్**

నల్లమాడ :ఫిబ్రవరి :08 (పుట్టపర్తి సమాచార్ న్యూస్)నల్లమాడ పరిధిలోని వంకరకుంట, రెడ్డిపల్లి, నల్లమాడ, మస్కవంకపల్లి, దొన్నికోట, పులగంపల్లి గ్రామాలలో రెడ్స్ స్వచ్ఛంద



సంస్థ వారు కళా జాత నాటక రూపంలో కరోనా వైరస్ గురించి అవగాహన కల్పించారు. రెడ్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత భానూజ, ప్రభుత్వ వైద్యాధికారి కృష్ణప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందు జాగ్రత్తలు పాటించి కరోన మహమ్మారి వైరస్ ను వ్యాపించకుండా అరికట్టాలని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. ప్రాణారక్షణకు వ్యాక్సిన్ వేసుకోవడం ఒక్కటే ఏకైక మార్గమన్నారు, మాస్కు ధరించాలి, భోజనమునకు ముందు చేతులు కడుక్కోవాలి, సామాజిక దూరం పాటించాలని కళా బృందం ద్వారా ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ అధినేత భానూజ,మండల మేనేజర్లు ఓబులప్ప,యల్లప్ప,ప్రభుత్వ వైద్య సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్, సంబంధిత గ్రామ సర్పంచులు, కార్యదర్శులు,రెడ్స్ ఏఎన్ఎం ధనలక్ష్మి, కోఆర్డినేటర్లు కె. లక్ష్మీపతి,సి. రమేష్,కె. పురుషోత్తం, ఆయా గ్రామాల్లోని రెడ్స్ విఆర్పీలు డేటా ఎంట్రీ ఆపరేటర్ కె. రమేష్ ,కళాజాత బృంద సభ్యులు తరిమెల రాజు,తిప్పేస్వామి,మారెన్న, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం టీకా మన లక్ష్యం:రెడ్స్ సంస్థ.

**నల్లమాడ :జనవరి :19(పుట్టపర్తి సమాచార్ న్యూస్ )**గ్రామ ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి వంద శాతం కరోనా టీకాలు వేయించుకోవాలని రెడ్ స్వచ్ఛంద సంస్థ పిలుపునిచ్చారు.స్థానిక మండల పరిధిలోని మసకవంకపల్లి గ్రామంలో రెడ్స్ స్వచ్ఛంద సంస్థ




ఆధ్వర్యంలో కరోనా వ్యాప్తి, వాటి నివారణ మరియు వ్యాక్సినేషన్‌పై గ్రామ వీధుల్లో పాఠశాల విద్యార్థులతో కలిసి బుధవారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్స్ మండల మేనేజర్ ఓబులప్ప,ఏ. ఎన్. ఎం.ధనలక్ష్మి, కోఆర్డినేటర్ లక్ష్మీపతి మాట్లాడుతూ కరోనా వ్యాప్తి, దానిని అరికట్టే నివారణయోపాయాలు గూర్చి గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఇంతవరకు గ్రామంలో టీకాలు వేయించుకోని 10 మందిని గుర్తించి వ్యాక్సినేషన్‌పై ఉన్న అనుమానాలను నివృత్తి చేసి,వారిని టీకాలు వేసుకునేందుకు సంసిద్ధులను చెయ్యడం జరిగింది, ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతినిత్యము

# కరోనాపై అవగాహన

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 18:** మండలంలోని కురుగుంట, అక్కంపల్లి, ఇందిరమ్మకాలనీ, కందుకూరు, రాచానపల్లి ప్రాంతాల్లో కరోనా నివారణపై కళాజాత బృందం పర్యటించి అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో కురుగుంట పీహెచ్‌సీ డాక్టర్ మనోజ్‌కుమార్, రెడ్స్ ఆర్గనైజేషన్ నిర్వాహకురాలు భానుజా తదితరులు పాల్గొన్నారు.



# రెడ్స్ ఆధ్వర్యంలో గ్రామాలలో కొవిడ్ వ్యాక్సిన్ సర్వే

ులదేవరచెరువు 16 నవంబరు (ప్రభన్యూస్): మండల పరిధిలోని అల్లా
పంచాయతీ వ్యాప్తంగా వున్న పలు గ్రామాలలో మంగళవారం రెడ్స్
చ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కోవిడ్ వ్యాక్సిన్ సర్వే నిర్వహించారు.అల్లాపల్లి,
డాల వారిపల్లి, యరాబల్లి,గౌనిపల్లి, చౌడంపల్లి, కోక్కంటివారిపల్లి
మాల్లో క్లస్టర్ కొఆర్డి నేటర్ సూర్యం , విలేజ్ రిసోర్స్ పర్సన్స్ నరేష్
మార్,మహేష్ లు ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. సర్వేలో భాగంగా కుటు
సభ్యుల వివరాలు, 18 లోపు,పైన సభ్యుల వివరాలను, మొదటి
,రెండవ డోస్ తీసుకున్న తేదీలను, వ్యాక్సిన్ తీసుకున్న వారి ఆరోగ్య
స్థితిని నమోదు చేస్తున్నట్లు సీసీ తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్
లప్ప,డేటాఆపరేటర్ నరసింహులు, ఆరోగ్య కార్యకర్తలు శ్యామలమ్మ,అశ్విని,
కార్యకర్తలు ఉమాదేవి,సుశీలమ్మ,వహీధ,అనుసుయమ్మ పాల్గొన్నారు.



కార్యక్రమంలో టిఏలు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా వ్యాప్తిని అరికట్టాలని అవగాహన

**ఓబులదేవరచెరువు 9ఫిబ్రవరి (ప్రభన్యూస్):**

మండల పరిధిలోని పలు గ్రామాలలో రెడ్స్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో క రోనా వైరస్ వ్యాప్తిని అరికట్టాలని ప్రజలలో అవగాహన కల్పిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంతో పాటు, సున్నంపల్లి,సుందరయ్యాకాలని, గాజుకుంటపల్లి లలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, రెడ్స్ స్వచ్ఛంద సంస్థాపకురాలు భానూజ, ప్రభుత్వ వైద్య అధికారి ఐనుద్దీన్ మాట్లాడుతూ జాగ్రత్తలు పాటించి కరోనా మహమ్మారి వైరస్ ను వ్యాపించకుండా అరికట్టాలని వారు పేర్కొన్నారు.ప్రతిఒక్కరు వాక్సిన్ వేయించుకోవాలన్నారు.మాస్క్ ధరించాలి, చేతులను సబ్బుతో లేదా శాని టైజర్ తో శుభ్రం చేసుకొని సామజిక దూరం పాటించాలన్నారు. కళాకారుల బృందం ద్వారా ప్రచార కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గోవిందు,శ్రావణి,ఎంపిడిఓ రఘునాథగుప్తా, ఈఓఆర్డీ రాజశేఖర్, మండల మేనేజర్ యల్లప్ప, ప్రభుత్వ వైద్య సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్, ఎంపీటీసీలు, రెడ్స్ సంస్థ కోఆర్డినేటర్స్ సూర్యం, విష్ణు, డేటా ఆపరేటర్ నరసింహ, మహేష్, నరేష్, అశ్విని, ఆదినారాయణ, సయ్యద్, పవన్, వినోద్, భారతి, అనిత పాల్గొన్నారు



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

ఈనాడు
అనంతపురం
క్రవారం 7 ఆగస్టు 2015 16 పేజీలు

## ఉమ్మడి నీటి యాజమాన్య విధానంపై క్షేత్రస్థాయి అధ్యయనం

**కదిరి పట్టణం, న్యూస్‌టుడే:** నల్లమాడ మండలం దొన్నికోట వద్ద అమలవుతున్న ఉమ్మడి నీటి యాజమాన్య విధానాన్ని తెలుసుకునేందుకు గురువారం వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర రంగాల ప్రతినిధులు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. వ్యవసాయశాఖ, వాసన్ స్వచ్ఛంద సంస్థ సాంకేతిక సహకారంతో నల్లమాడ మండలం దొన్నికోటలో 'రెడ్స్' సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ విధానాన్ని తెలుసుకున్న వ్యవసాయ శాఖ రాష్ట్ర సలహాదారు నారాయణ చౌదరి, రాష్ట్ర పర్యవేక్షకుడు రమణమూర్తి, రాయలసీమ జిల్లాల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దొన్నికోటకు వచ్చారు. ఇక్కడ బోరు ఉన్న రైతులు, బోరు లేని రైతులు అనుసరిస్తున్న ఉమ్మడి నీటి యాజమాన్య పద్ధతులను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ సంవత్సరం కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో అమలుచేయనున్నట్లు వ్యవసాయ శాఖ సలహాదారు తెలిపారు. కార్యక్రమంలో వాసన్ ప్రోగ్రామ్ అధికారిణి భాగ్య, రెడ్స్ అధ్యక్షురాలు భానుజ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



ఉమ్మడి నీటి యాజమాన్య విధానాన్ని తెలుసుకుంటున్న అధికారులు





## ముఠాను అడ్డుకున్నందుకు
# ఇంటిని కాల్చేశారు



